# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 463 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.12.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మానవత్వం మంటల్లో

### బెల్ట్ షాపులు సమాజాన్ని ముంచుతుంటే, అధికారులు నిద్రమత్తులో తెలంగాణ మేల్కొలుపు సమయం ఎప్పుడో?

### చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ ప్రతినిధి, నివాస్ న్యూస్ . సెప్టెంబర్ 11



తెలంగాణలో మానవత్వం నిత్యం మంటల్లో కాలి పోతుందా అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఇంటి వద్ద వినిపిస్తోంది. మద్యం మత్తులో బంధాలను మరిచి ఒకరిని ఒకరు చంపుకోవడం రోజువారీ సంఘటనలా మారింది. పైసల కోసం ప్రాణాలు బలిచేయడం, బంధాలను చీల్చివేయడం, మానవత్వాన్ని రాక్షసత్వంతో మార్చివేయడం ఇవన్నీ తెలంగాణ భవిష్యత్తుపై నల్ల మేఘాల్లా కమ్ముకుంటున్నాయి.

సమస్య మూలాలు

మద్యం బానిసత్వం: నిర్ణయశక్తిని చంపి, చిన్న వివాదాన్నే రక్తపాతం చేస్తోంది.

బెల్ట్ షాపుల విస్తరణ: ప్రతి గల్లీలో ఒక షాప్, మందు అందుబాటులో ఉండటం హింసకు తలుపులు తెరుస్తోంది.

పేదరికం, ఆర్థిక ఒత్తిడి:

కుటుంబాలు ఆదాయానికి బదులుగా మద్యం కోసం డబ్బు ఖర్చు చేస్తున్నారు.

కుటుంబ బాధ్యత లోపం: అనురాగం లేకపోవడం దారుణాలకు దారితీస్తోంది.

ప్రభుత్వ నిర్లక్ష్యం: ప్రజల ప్రాణాల కంటే అధికారులు జీతం కోసం పనిచేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది.

సమాజం ఎదుర్కొంటున్న అవరోధం

బెల్ట్ షాపులు స్కూల్, ఆలయాల దగ్గర వరకూ పాకి పిల్లల భవిష్యత్తును విషపూరితం చేస్తున్నాయి. నియంత్రణ లేని విక్రయం సమాజాన్ని చీకటిలోకి నెట్టేస్తోంది. “దున్నపోతు మీద వాన కురిసినట్టే అధికారులు వ్యవహరిస్తున్నారు” అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేమన తత్వం గుర్తుంచుకోవాలి

“మానవత్వం లేని జీవితం శూన్యం.”

మద్యం మత్తులో బంధాలను మరిచి ప్రాణం తీసే సమాజం, నిజంగా జీవన విలువలు కోల్పోతున్న సమాజమే.

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ వ్యాఖ్యలు

“మనిషి మనిషికి శత్రువు కాకూడదు. విద్యార్థులకు పాఠాలు మాత్రమే కాకుండా మానవత్వం నేర్పాలి. ఒకరిపై ఒకరు ప్రేమతో జీవిస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. బెల్ట్ షాపులు లేని గ్రామమే నిజమైన పల్లె ప్రగతి పథంలో నడుస్తుంది” అని ఆయన మేల్కొలుపు పిలుపునిచ్చారు.

పరిష్కార దిశలో – మేధావులు ముఖ్యం

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు

రీహాబ్ – కౌన్సెలింగ్ సెంటర్లు

పాఠశాలల నుంచి ప్రజా అవగాహన కార్యక్రమాలు

పోలీసులు – ప్రజల సంయుక్త కమిటీలు

విద్యార్థి సంఘాలు, మేధావుల భాగస్వామ్యం

పేదలకు నగదు బదులు అవసరమైన సరుకులు

తెలంగాణకు మేల్కొలుపు ఘట్టం

ఇప్పుడే సమయం.

మానవత్వాన్ని మంటల్లో కాలనివ్వకూడదు. బెల్ట్ షాపులు లేకపోతే కుటుంబాలు సంతోషంగా ఉంటాయి, పల్లెలు శాంతి చూడగలవు, తెలంగాణ నిజమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది.

ప్రభుత్వం, విద్యార్థి సంఘాలు, మేధావులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థలు ం అందరూ కలిసే ఈ మంటలను ఆర్పగలరు. ప్రేమ, అనురాగమే సమాజానికి నిజమైన దారికనిపించే దీపం.

## ఈ నెల 13, 14వ తేదీల్లో మేడారం పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

మేడారం గద్దెల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి మహాజాతరలోపే పనులు పూర్తిచేయాలని టార్గెట్. ఉన్నత స్థాయి సమీక్ష చేయబోతున్న ముఖ్యమంత్రి.

## ఈ నెల 15న తెలంగాణ క్యాబినెట్ భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

రాష్ట్ర క్యాబినెట్ ఈనెల 15న సమావేశం కానుంది. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం, పంచాయతీ ఎన్నికలపై చర్చించనుంది. ఓవైపు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన గడువు దగ్గర పడుతుండగా, మరోవైపు 42% బిసి రిజర్వేషన్లకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తారా అన్న దానిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ప్రత్యేక జీవో ద్వారా ఎన్నికలకు వెళ్లే అంశంపై మంత్రివర్గం ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గందరగోళం స్పందించిన రాజ్‌భవన్




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

హైదరాబాద్ తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రప్రభుత్వం 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న తమీన్ అన్సారియాను గుంటూరు జిల్లాకు, అనంతపురం జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్‌ను బాపట్ల జిల్లాకు,నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ను అనంతపురం జిల్లాకు,పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్‌ప్రసాద్‌ను శ్రీ సత్యసాయి జిల్లాకు కలెక్టర్లుగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్‌గా పనిచేస్తున్న కృతికా శుక్లాను పల్నాడు జిల్లాకు,ఎపిపిఎస్‌సి కార్యదర్శిగా ఉన్న పి రాజాబాబును ప్రకాశం జిల్లాకు, సమచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న హిమాన్షు శుక్లాను నెల్లూరు జిల్లాకు, సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న ఎన్ ప్రభాకర్ రెడ్డిని పార్వతీపురం మన్యం జిల్లాకు, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా ఉన్న నిషాంత్ కుమార్‌ను అన్నమయ్య జిల్లాకు, సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా ఉన్న ఎ .సిరిని కర్నూలు జిల్లాకు,రీహెబిలిటేషన్ అండ్ సెటిలిమెంట్ కమిషనర్ ఎస్ రామసుందర్ రెడ్డిని విజయనగరం జిల్లాకు, ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరిని తూర్పు గోదావరి జిల్లాకు కలెక్టర్లుగా నియమించింది.

## దేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్,రేపు ప్రమాణ స్వీకారం!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11



దేశ 15వ ఉపరాష్ట్రపతిగా రేపు రాష్ట్రపతి భవన్లో ప్రమాణ స్వీకారం చేయను న్నారు. సిపి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ ఘన విజయం సాధిం చిన సంగతి పాఠకులకు తెలిసిందే.. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్య తలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.భారత ఉపరాష్ట్రపతి పదవికి జగ దీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూట మి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

## సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు నోటిఫికేషన్

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11




హైదరాబాద్ సాదా బైనామా భూములున్న తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సాదాబైనామ కింద దరఖాస్తు చేసుకున్న భూముల క్రమబద్ధీకరణకు ఇవాళ నోటిఫికేషన్ విడుదల చేసింది 12-10-2020 నుంచి 10-11-2020 మధ్యకాలంలో దరఖాస్తు చేసుకున్న సాదాబైనామ భూములను క్రమబద్ధీకరించనుంది. 26-08-2025న రాష్ట్ర హై కోర్ట్ ఇచ్చిన ఆదేశాలమేరకు ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది తెలంగాణ సర్కారు. ఈ పథకం కింద, గరిష్టంగా 5 ఎకరాల వరకు కేవలం కాగితాలపై నమోదైన భూములను క్రమబద్ధీకరించడం జరుగుతుంది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, 2 జూన్ 2014కు ముందు జరిగిన సాదాబైనామ లావాదేవీలు ఈ క్రమబద్ధీకరణకు వీలవుతాయి. ఈ పథకం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ), కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలోని భూములకు వర్తించదు. కానీ, నిర్దిష్ట నోటిఫైడ్ మండలాలు మినహాయిస్తారు చిన్న, సన్నకారు రైతులకు 5 ఎకరాల వరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉంటుంది. అయితే 5 ఎకరాలకు మించిన భూములకు ఈ రుసుములు చెల్లించాలి. ఈ కార్యక్









## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్ హత్య.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

ఉటా కౌంటీలోని వర్సిటీలో చార్లీ కిర్క్‌పై కాల్పులు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చార్లీ కిర్క్ మృతి. చార్లీ కిర్క్ మృతిపట్ల డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి. కిర్క్ మృతికి సంతాపంగా జాతీయ జెండాను అవనతం చేయాలని ఆదేశం.

## హుజూరాబాద్ జామే మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో సిరాతన్ ఉన్ నబీ పోస్టర్ ఆవిష్కరణ.



హుజురాబాద్ నియోజకవర్గం నివాస్ న్యూస్ ఛానల్ ప్రతినిధి సెప్టెంబర్ 11 హుజురాబాద్ పట్టణం జమియాత్ ఉలమా వారి ఆధ్వర్యంలో వచ్చే నెల 19 వ తేదీన నిర్వహించే సీరత్ ఉన్ నబి ( మొహమ్మద్ ప్రవక్త) జీవిత చరిత్ర మీద పరీక్షలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు కావున ఇట్టి అవకాశాన్ని తల్లిదండ్రులు అందరు సద్వినియోగం చచేసుకోగలరని మా మనవి ఈ కార్యక్రమం లో జామ మస్జీద్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,మదర్స దారులు ఉలూమ్ ప్రిన్సిపాల్ మౌలానా షేక్ నయీమ్, జామియాత్ ఉలమా హుజురాబాద్ ప్రెసిడెంట్ హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, ముఫ్తి షాకీర్ మౌలానా సోహెల్, మస్జీద్ ఏ బషీర్ ప్రెసిడెంట్ షేక్ ఫయాజ్, జామియాత్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ అమీర్ ముషూ మురాద్, పాల్గొన్నారు.

## ఫోర్త్ సిటీ నుండి అమరావతికి నిర్మించే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు రూ.10 వేల కోట్ల అంచనా



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

ఫోర్త్ సిటీ నుండి అమరావతికి నేరుగా చేరుకునేందుకు 12 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే తెలంగాణలోని రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా అమరావతికి చేరుకుని, అక్కడి నుండి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ఫ్యూచర్ సిటీ నుండి అమరావతికి 211 కి.మీ కాగా బందర్ పోర్టుకు దాదాపు 297 కి.మీ పొడవునా 12 లేన్లతో నిర్మించాలనే యోచనలో కేంద్రాన్ని కోరిన ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఈ ఎక్స్‌ప్రెస్ వే కోసం రూ.10 వేల కోట్ల ప్రాథమిక అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం

## ఉత్తమ ఉపాధ్యాయులుగా అనిల్ కుమార్ కు అవార్డ్



మహబూబాబాద్ జిల్లా,కురవి సెప్టెంబర్ 11(నివాస్ న్యూస్)మండలంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా పిడి పి.అనిల్ కుమార్ అవార్డు పొందడం జరిగింది.2024-25 సంవత్సరానికి నేషనల్ లెవెల్ కు 23 మందిని జాతీయస్థాయి క్రీడల్లో గిరిజన పాఠశాల బాలికలను ప్రతిభ కనబరిచిల తీర్చిదిద్దిడతో అవార్డు పొందారు.వారి ప్రతిభను గుర్తించి మండల ఎం.ఈ.ఓ బాలాజీ,పాఠశాల హెచ్ఎం బి.బాబు హెచ్.డబ్ల్యు.ఓ.సునీత,ఉపాధ్యాయ బృందం,నాలుగో తరగతి ఉద్యోగులు అభినందించి శాలువతో సత్కరించారు.

## ఈ నెల 23 తారీకున్న స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా, మరిపెడ సెప్టెంబర్ 11(నివాస్ న్యూస్) మండలం, పురుషోత్తమైగూడెం గ్రామంలో ప్రముఖ నాయకుడు నూకల నరేష్ రెడ్డి ఈ నెల 23 తారీకు న (మంగళవారం) ఉదయం 10:45 గంటలకు విగ్రహ ఆవిష్కరణకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, హెచ్ఆర్సీ మాజీ చైర్మన్ ఆర్. సురేందర్ రెడ్డి విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రాన్ని నూకల నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు సహోదరుడు ఎన్.వి.ఆర్.ఎన్. రెడ్డి, కుమారులు నూకల అనిరుధ్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి, హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ "నరేష్ రెడ్డి తన జీవితం మొత్తం ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన పేరు ఎప్పటికీ స్మరణీయంగా ఉంటుంది. ఆయనను స్మరించుకుని ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

### మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



మహబూబాబాద్, ప్రతినిధి (సెప్టెంబర్ 11) నివాస్ న్యూస్ :

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి కె.వి పవన్ కుమార్ కథనం ప్రకారం పదో తారీకున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ౦84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ఐ డి ఓ సి లోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్ లు చేసినారని, ఈ చర్య వలన జిల్లా పరిపాలనా విధానానికి ఇబ్బందికరంగా ఉంటుందని,౦84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.వి పవన్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.

## పోఖరా నుంచి ఖాట్మండూ బయలుదేరిన తెలుగు పౌరులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

అమరావతిమంత్రి లోకేష్ చొరవతో నేపాల్ లోని పోఖరా నుండి 10మంది తెలుగుపౌరులు మధ్యాహ్నం 12:40 గంటలకు ప్రత్యేక విమానంలో ఖాట్మండూ బయలుదేరారు. వారంతా 1:15 గంటలకు ఖాట్మండూ చేరుకుంటారు. ఈ మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి విశాఖ బయలుదేరే ఇండిగో విమానంలోనే వారిని కూడా రాష్ట్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఖాట్మండూ నుంచి ఏపీ పౌరులను రాష్ట్రానికి రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

## ఏపీలో భారీగా ఐపీఎస్, ఐ ఏఎస్, ల బదిలీలకు కసరత్తు పూర్తి.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11

ఆర్ టి నెం.1665 పేరుతో నిన్న రాత్రి ఖాళీ జీవో అప్?లోడ్. సీఎం సంతకం కాలేదని పెండింగ్ లో పెట్టినట్లు సమాచారం. ఇవాళ భారీస్థాయిలో ఐ పి ఎస్, ఐఏఎస్ ల అధికారుల బదిలీలు. మూడు రోజుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని సర్కార్ నిర్ణయం.ఈనెల 15, 16న కలెక్టర్లతో సీఎం చంద్రబాబు కాన్ఫరెన్స్.

## నీటి కాలుష్యం వల్లే మరణాలు

మంగళగిరి : తురకపాలెంలో అంతు పట్టని మరణాలకు నీటి కాలుష్యం కారణమని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ తెలిపారు. ఇటీవల ఆ గ్రామంలో ప్రజా ఆరోగ్య వేదిక బృందం పర్యటించిన సందర్భంగా వివరాలను ఆయన గురువారం వెల్లడించారు. మరణాలకు మతం రంగ పులమడం, విశ్వాసాలకు ఆపాదించే ప్రయత్నాలు సరికాదన్నారు. కొంతకాలంగా గ్రామంలో దాదాపు 100 మంది అంతుచిక్కని వ్యాధితో మరణించారనే సమాచారంతో తమ బృందం గ్రామంలోని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిందని, నీటి కాలుష్యం వల్లే వ్యాధులు ప్రబలినట్లు తాము గుర్తించామని చెప్పారు. ప్రభుత్వం రక్షితనీటి సరఫరాను ఆ గ్రామానికి ఏర్పాటు చేయాలని కోరారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై అప్పీల్ కు టీజీపీఎస్సీ?

## గుదిబండలా మారిన గ్రూపు 1 పరీక్షలు! తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ ఒక్క నియామకం లేదు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11




గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని హైకోర్టు సింగిల్ జడ్జి తాజాగా తీర్పు ఇచ్చిన విషయం పాఠకుల కు తెలిసిందే. పునర్ మూల్యాంకనం చేయలేకపోతే పరీక్షలను రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని కోర్టు తీర్పు వెల్లడించింది.

ఈ తీర్పుపై అప్పీలుకు వెళ్లాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. టీజీపీఎస్సీ గురువారం న్యాయనిపుణులతో ఈ విషయంపై చర్చించింది. ఆ తర్వాత టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సర్కారుకి రిపోర్టు పంపినట్లు సమాచా రం.సర్కారు అనుమతి ఇచ్చాక టీజీపీఎస్సీ రివ్యూ పిటిషన్ దాఖలు చేసే ఛాన్స్ ఉంది.

గ్రూప్-1 ఫైనల్ లిస్ట్‌లో ఉన్న అభ్యర్థులు కూడా సింగిల్ జడ్జి ధర్మాసనం తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.తమకు ఉద్యోగాల నియామక పత్రాల అందజేత మాత్రమే మిగిలి ఉన్న సమయంలో తీర్పు రావడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. వారు డివిజన్ బెంచ్‌కు వెళ్లే అవకాశం ఉంది

అక్కడ తమకు అనుకూలం గా తీర్పు రాకపోతే సుప్రీం కోర్టుకు సైతం వెళ్దామని భావిస్తున్నారు. గ్రూప్-1 పరీక్ష ఫలితాలపై వచ్చిన తీర్పుతో గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల నియామకాలపైనా ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది.ఎందుకంటే, గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాకే గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు భర్తీ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ కూడా ఆలస్యం కానుంది..

నిరుద్యోగుల్లో మళ్ళీ నిరాశే!

తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మూల కారణాల్లో కీలకమైనది ఉద్యోగాలు. దీనికోసం సాగిన ఉద్యమంలో అనేక మంది యువత తమ ప్రాణాలను పణంగా పెట్టారు. ఎట్టకేలకు రాష్ట్రాన్ని సాధించుకున్నా.. గడచిన 11 ఏళ్లలో గ్రూప్-1 నియామకాలు ఒక్కసారి కూడా జరగకపోవడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. 2012లో ఉమ్మడి రాష్ట్రం లో ఇచ్చిన నోటిఫికేషనే చివరిది. ఆ తర్వాత స్వరాష్ట్రంలో ఒక్కసారి కూడా ఈ ప్రక్రియ పూర్తికాలేదు.

2022లో తొలిసారి గ్రూప్-1 నోటిఫికేషన్ వేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 503 పోస్టుల భర్తీ కోసం ప్రకటన విడుదల చేయగా.. 2.86 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 25,050 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. తుది పరీక్ష పూర్తికాకముందే పేపర్ లీకేజీ కుంభకోణం బయటపడింది. పరీక్ష రద్దయింది. అనంతరం 2023లో రెండోసారి నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్-11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది హాజరయ్యారు.

కానీ, బయోమెట్రిక్ తీసుకో లేదన్న కారణాలతో పరీక్షల ను హైకోర్టు రద్దుచేసింది. రెండుసార్లు పరీక్షలు రద్దవడంతో 2023 ఆఖర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశారు. కొత్తగా 2024లో మూడోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. అంతకుముందున్న 503 పోస్టులకు అదనంగా మరో 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా..

4.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 3.02 లక్షల మంది ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యారు. 31,382 మంది మెయిన్స్ కు అర్హత సాధించారు. వీరిలో నుంచి తుది జాబితా ప్రకటించి ఫలితాలు విడుదల చేశారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయింది. నియామక పత్రాలు ఇవ్వాల్సిన తరుణంలో విషయం మళ్లీ కోర్టుకు వెళ్లింది. పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ నిర్లక్ష్యంపై కోర్టు తీవ్రస్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫలితాలను రద్దు చేసింది.

## జక్లేర్ చెరువు కట్ట పైన.కంకర లోడుతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన దృశ్యం.

### అధ్వాన్నంగా జక్లేర్ చెరువు కట్ట రహదారి...



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో జక్లేర్ గ్రామం.గుంతలమయమైన రోడ్డుతో ప్రయాణం అంటేనే భయం... ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు. మంత్రిగారు జర జక్లేర్ చెరువు కట్ట రహదారిపై దృష్టి సారించాలి..సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.. మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై రహదారి అద్వాన్నంగా మారి ప్రమాదాలు సంభవిస్తున్నాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ రహదారిపై అడుగడుగునా గుంతలు పడడంతో ప్రయాణికులు ప్రయాణించాలంటేనే భయపడుతున్నారని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనదారులు వాహనాలను నడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రహదారిపై నుంచే అంతరాష్ట్ర రహదారికి వెళ్లాల్సి వస్తుందని అనునిత్యం వివిధ రకాల వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని ప్రజల ప్రాణాల%శీ%టే అధికారులకు,పాలకులకు లెక్క లేదా అని ఆయన ప్రశ్నించారు.ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే గాని స్పందించరా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు మారుతున్న ఈ రోడ్డు మరమ్మత్తుకు మాత్రం నోచుకోవడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.నాయకులు గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామంటూ ఎన్నికల సమయంలో హామీలు ఇస్తారు, తీరా అధికారంలోకి రాగానే హామీలు మరుస్తారని ఆయన ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా ఈ రోడ్డు సమస్యపై మంత్రి,జిల్లా ఉన్నతాధికారులు,పాలకులు దృష్టి సారించి చెరువు కట్టపై బీటి రోడ్డు నిర్మించి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని మహేష్ గౌడ్ కోరారు.

## హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

హైదరాబాద్ నివాస్ న్యూస్




సెప్టెంబర్ 11 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రోజుఉదయం 11 గంటలకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మొదట మూడు ప్రతిపాదిత హై స్పీడ్ రైల్వే ప్రాజెక్టులపైన సమీక్ష చేయనున్నారు సీఎం. తెలంగాణ మీదుగా మూడు హైస్పీడ్ రైలు మార్గాలకు ప్రణాళికపై అధికారులతో మాట్లాడనున్నారు. హైదరాబాద్ - చెన్నై, హైదరాబాద్ - బెంగళూరు మార్గాలకు ప్రభుత్వం ఇప్పటికే అలైన్‌మెంట్లు ఖరారు చేసింది. ఇంకా ప్రతిపాదన దశలోనే హైదరాబాద్ అమరావతి హైస్పీడ్ రైలు మార్గం ఉంది. ఈ అలైన్ మెంట్‌పై కూడా అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించనున్నారు. ఈ సమీక్షలో రైల్వే ముఖ్య ఇంజనీర్లు, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు. వికారాబాద్ - కృష్ణా, డోర్నకల్ గద్వాల, కల్వకుర్తి మాచర్ల మార్గాలపై కూడా మాట్లాడనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.అలాగే, రీజనల్ రింగ్ రైల్వే ప్రాజెక్టుపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రీజినల్ రోడ్డుకు సమాంతరంగా రైలు అలైన్‌మెంట్ ప్రతిపాదనపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. గ్రూప్-1పై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడంపై సమీక్ష చేసే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలనే ఆలోచనలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉంది. ఈ విషయంపై కూడా సీఎం రేవంత్‌రెడ్డి చర్చించే అవకాశాలు ఉన్నాయి..

# భద్రాదిలో ఉపాధ్యాయ సమస్యలపై పి.ఆర్.టి.యూ ప్రతినిధుల మెమొరాండం

## ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పూనెం.నరసయ్య



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాది జిల్లా విద్యాశాఖాధికారిని పి.ఆర్.టి.యూ నాయకులు గురువారం కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూనెం నర్సయ్య, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ ఎస్.ఎ ప్రమోషన్లలో మిగిలిపోయిన ఖాళీలను మరలా ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని,ఖాళీగా ఉన్న డి.ఎస్.ఓ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా అవసరమైన చోట ఉపాధ్యాయుల కేటాయింపులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో అంగరంగ వైభవంగా తీజ్ ఉత్సవాలు



**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 11, నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

కాకతీయ యూనివర్సిటీలో గిరిజన విద్యార్థిని విద్యార్థులు గత తొమ్మిది రోజులుగా బంజారాల ఆరాధ్య దైవం మేరమయాడి మరియు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో వారి కుల పండుగ అయిన బంజారా తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నిన్నటితో చివరి రోజు కావడం వలన తీజ్ ఉత్సవ కమిటీ, కాకతీయ యూనివర్సిటీ గిరిజన విద్యార్థి నేత లిమాలోత్ తిరుపతి నాయక్‌లి పిలుపుమేరకు కొంతమంది అతిథులను ఆహ్వానించడం జరిగింది. ఈ తీజ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా యూనివర్సిటీలో బంజారా తీజ్ నిర్వహణకు సహకరించిన అధికారులకు పెద్దలకు, కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ తీజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఏమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం , ఏమ్మెల్యే కే ఆర్ నాగరాజు యూనివర్సిటీ ప్రొఫెసర్లు సురేష్ లాల్ , ప్రొఫెసర్ హనుమంతు ప్రొఫెసర్ రమేష్ అదేవిధంగా యూనివర్సిటీ గిరిజన విద్యార్థి నాయకులు డాక్టర్ రాజు నాయక్, డాక్టర్ ఉషన్ నాయక్, డాక్టర్ స్వామి నాయక్, వినోద్ లోక్ నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్ హాజరయ్యారు. ఈ నవరాత్రి తీజ్ ఉత్సవాలకు యూనివర్సిటీ గిరిజన విద్యార్థులు ధరావత్ సూర్య,యాదగిరి,సురేష్,సందీప్, ఎలందర్, ఆలోజీ, సునీల్, చరణ్ బాలాజీ,ప్రసాద్,రాంబాబు,నవ్య, స్నేహ, అనిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు

# కొత్త కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం.. నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి. కలెక్టర్లు ఉత్తమ పనితీరు కనబరచాలి. సీఎం అంటే కామన్‌మ్యాన్ అని చెబుతున్నా మీరూ అదే పాటించండి. రూల్స్ ప్రకారమే కాదు.. మానవీయకోణంలో పనిచేయండి. ఫేక్ ప్రచారాలు పెనుసవాలుగా మారాయి. తక్షణమే మీరు స్పందించండి సీఎం చంద్రబాబు

# ఏపీలో ప్రతినెలా 29,762 రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

వృద్ధుల ఇళ్లకు వెళ్లి సరుకులు ఇస్తున్నారు. దేశంలోనే 96.5 శాతం ఈ-కేవైసీ చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ నెల 15 నుంచి అన్ని జిల్లాల్లో కార్డులు పంపిణీ. 3 నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే కార్డు రద్దు అవుతుంది. వైట్ కార్డు ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. అక్టోబర్ 31 వరకు ఉచితంగా స్మార్ట్ కార్డులు మంత్రి నాదెండ్ల మనోహర్

# సూపర్ 6 సూపర్ హిట్ సభలో పాల్గొన్న మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.












**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

అనంతపురంలో కూటమి ఆధ్వర్యంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభ అనుకున్నదానికంటే మిన్నగా విజయవంతమైంది. 15 నెలల పాలనా విజయాలను ప్రజలకు తెలియచేసే గొప్ప కార్యక్రమంలో ప్రజలకోసం పనిచేస్తున్న నాయకులతో కలిసి వేదిక పంచుకోవడం మర్చిపోలేని జ్ఞాపకం. ప్రభుత్వ పథకాల ఫలాలు అనుభవిస్తున్న ప్రజల జయజయధ్వానాలు. కేరింతలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ప్రజానాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సభా మైదానంలోకి అడుగుపెట్టిన వెంటనే ప్రజల హర్షాతిరేకాలు, అభిమానంతో కూడిన నినాదాలు మిన్నంటాయి. దార్శనిక నాయకుడి స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని సభకు వచ్చిన అశేష జనవాహిని ఆసాంతం శ్రద్ధగా ఆలకించింది. రాష్ట్రసారథి చంద్రబాబు ముఖ్యంగా తల్లికి వందనం, స్త్రీశక్తి పథకాల ప్రస్తావన చేసినప్పుడు మహిళల ముఖాల్లో కనిపించిన సంతోషం అంతా ఇంతా కాదు. సూపర్ సిక్స్ సభను నీరుగార్చడానికి జగన్ చేసిన ప్రయత్నాలు, ప్రెస్ మీట్ పేరుతో ఆయన చెప్పిన అబద్ధాలు , సభ విజయంతో పటాపంచలైపోయాయనే చెప్పాలి. జగన్ వ్యాఖ్యలు గమనించాక ఆయన తక్షణమే ప్రపంచస్థాయి పేరున్న మానసిక ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటే మంచిదనిపించింది. జగన్...వైసీపీనేతల హద్దులు మీరే ప్రవర్తన, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ప్రజాసంక్షేమం.. సంతోషం.. రాష్ట్రాభివృద్ధి.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సాగుతున్న కూటమిప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వ వేగాన్ని అడ్డుకోలేవు. వాహన మిత్ర పథకం ద్వారా ఏటా రూ.15వేల ఆర్థికసాయం అందిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రకటనతో ఆటోవాలాలకు దసరా పండుగ ముందే వచ్చింది. ఆటోలపై ఆధారపడిజీవించే వారికి తప్పక న్యాయం చేస్తామన్న మాట ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక.. రాష్ట్రానికి మరింత మేలుచేస్తుందని, తమజీవితాలు మెరుగుపరుస్తుందనే నమ్మకం నేటి సభసాక్షిగా వెల్లడైన ప్రజా స్పందనలో స్పష్టంగా కనిపించింది. సభకు వస్తేనే పథకాలు..ప్రభుత్వ ప్రయోజనాలు అంటూ జగన్.. వైసీపీనేతలు..వారి ఫేక్ మీడియా చేసిన దుష్ప్రచారానికి విరుద్ధంగా సీమజిల్లాలతో పాటు, రాష్ట్రం నలుమూలల నుంచి మూడుపార్టీల శ్రేణులు, ప్రజలు లక్షలాదిగా తరలి రావడం విశేషం.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ తో వైసీపీ నేతల ఏడుపులు, పెడబొబ్బలు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

సాగరమాల రోడ్ల కోసం రూ.2.56 కోట్లు పన్ను చెల్లించి ఏఎంఆర్, వీడీబీ కంపెనీలు గ్రావెల్ తోలుకుంటే మేం దోచుకున్నామంటారా. దోపిడీ అంటే ఏంటో తెలుసా గత ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి, కనుపూరు చెరువు నుంచి కోట్లాది రూపాయల విలువైన గ్రావెల్ ను రైతుల పేర్లతో లేఅవుట్లకు అమ్ముకోవడం. జాతీయ రహదారుల నిర్మాణాలకు గ్రావెల్ ను తోడేరు నుంచి తోలుతారా..? మా రాజకీయ జీవితంలో ఎప్పుడూ వెదవ పనులు చేయలేదు..చేయబోము. అవినీతి, అక్రమాలు, దోపిడీ, అరాచకాలతో పాటు అజ్ఞాతవాసంతోఎన్నో రికార్డులు సృష్టించిన మా కాకాణికి డాక్టర్ 204 పేరుతో మరో డాక్టరేట్ ఇవ్వాల్సిందే : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

# స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికీ ఇవ్వాలి

గుంటూరు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రభుత్వం ఇస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల్లో తప్పులను ప్రభుత్వమే ఉచితంగా సరిచేయాలని, కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తామని చెప్పిన మాటను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. పాతగుంటూరులోని సుందరయ్య భవన్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సాధారణ రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్‌కార్డులు తీసుకురావడం మంచిదే అయినా ఈ కార్డుల్లో వచ్చిన తప్పులకు ప్రభుత్వానిదే బాధ్యత కాబట్టి వాటిని ఉచితంగా సరిచేయాలన్నారు. ఎక్కువ కార్డులలో పేర్లు, బంధుత్వం వంటి ఇతర తప్పులు వస్తున్నాయని, ఇవి ప్రజలు అప్లికేషన్ పెట్టడం వల్ల వచ్చిన తప్పులు కాదని అన్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న డేటా అధారంగా స్మార్ట్ కార్డులు ఇస్తున్నారని, వీటిని సరిచేసుకోవాలంటే మీ-సేవ కేంద్రాల్లో అప్లికేషన్ పెట్టుకోవాలని చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వీటి భారం ప్రజలపై వేయడం సరికాదని, ప్రభుత్వం చేసిన పొరపాటుకు ప్రభుత్వమే బాధ్యత వహించి సరిచేయాలని డిమాండ్ చేశారు. నూతన కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవటానికి, కార్డుల్లో ఫ్యామిలీ డివైడ్ చేసుకోవటానికి, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని కోరారు. కొత్త కార్డు కోసం, కార్డుల విభజన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వెంటనే వీటికి అవకాశం కల్పించాలని కోరారు.

# ప్రస్తుతం నేపాల్‌లో అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు సహాయం చేయనుంది.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.. నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ పౌరులు చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నంబర్ల ద్వారా సంప్రదించవచ్చు. శ్రీమతి వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రెటరీ – లైజన్ హెడ్ +91 9871999044. శ్రీ జి రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ +91 9643723157. శ్రీ సిహెచ్ చక్రవర్తి, ప్రజా సంబంధాల అధికారి +91 9949351270. తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. తప్పుడు




ప్రచారాన్ని పట్టించుకోవద్దని సూచించింది. తెలంగాణ పౌరులకు నేపాల్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది.

# అంగరంగ వైభవంగా సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ....

హనుమకొండ వరంగల్ :సెప్టెంబర్ 11 న్యూస్

సామాజిక న్యాయం రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడా బంజారా మనుగడ సాధనకై విద్యార్థుల భవిష్యత్తు కొరకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన ఆనాడు సంత శ్రీ తపశ్రీ రామారావు మహారాజు గారి చేతుల మీదుగా ఆవిర్భవించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహానీ యుడు స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది ఈ దశాబ్ద కాలంలో లంబాడ గిరిజన హక్కుల సాధనకై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగింది... అందులో భాగంగా సేవాలాల్ సేన హన్మకొండ వరంగల్ దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నేడు హనుమకొండ వరంగల్ జిల్లాలో జెండా ఆవిష్కరణ సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద జెండా ఎగరవేశారు జాతీయ ఐక్యతను చాటి చెప్పడమే సేవాలాల్ సేన ప్రధాన కర్తవ్యం స్వతంత్రం వచ్చి నేటికీ 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడా బంజారా



గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడడం లేదు కావున ఈ దశాబ్ద కాలంగా చేసినటువంటి పోరాటాల ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలని ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్న బడినటువంటి లంబాడ గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలని సంకల్పంతో ముందుకు కదులుతున్నాం ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు చినబాబు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల్ నాయక్ డా. గుగులోతు రాజు నాయక్ ఆంగోతు వినోద్ లోక్ నాయక్ డా,, మాలోతు చందు నాయక్ కెలోతు సత్యవతి బిక్షపతి నాయక్ మాలోతు విజయ నాయక్ ఇస్లావత్ ఆలోజి నాయక్ బోడ నరసింహ నాయక్ భుక్య హేమా నాయక్ లావుడియా రాజు నాయక్ సునావత్ జవహర్లాల్ నాయక్ మాలోతు రమేష్ నాయక్ మొదలైన వారు పాల్గొన్నారు...

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు: కోర్టులో చెవిరెడ్డికి మరోసారి చుక్కెదురు

**చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన విజయవాడ ఏసీబీ కోర్టు**

**కేసులో చెవిరెడ్డి పాత్ర కీలకమని కోర్టులో వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది**

**బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ప్రభుత్వ న్యాయవాది**

**ప్రభుత్వ న్యాయవాది వాదనలు పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి కోర్టులో మరోసారి నిరాశ ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టు నిన్న తిరస్కరించింది. గత వారం ఈ పిటిషన్‌పై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. దీనిపై నిన్న సాయంత్రం కోర్టు తీర్పును వెలువరించింది. ప్రాసిక్యూషన్ వాదనలను పరిశీలించిన న్యాయస్థానం.. ఈ దశలో బెయిల్ మంజూరు చేయడం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడింది. ఈ కేసులో చెవిరెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రభుత్వ న్యాయవాది జేడీ రాజేంద్రప్రసాద్ కోర్టులో వాదనలు వినిపించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్లకు పంచేందుకు మద్యం ముడుపుల సొమ్మును కొందరు వైసీపీ ప్రజా ప్రతినిధులకు చేరవేశారని ఆయన పేర్కొన్నారు. చెవిరెడ్డికి చెందిన సంస్థలపై సిట్ అధికారులు ఇటీవల తనిఖీలు నిర్వహించి, పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారని



కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసు ఇప్పటికీ విచారణ దశలో ఉండటంతో చెవిరెడ్డికి బెయిల్ మంజూరు చేస్తే తదుపరి దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయాధికారి భాస్కరరావు.. చెవిరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చారు. ఇంతకు ముందు కూడా చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురైంది.

# విజయవాడలో డయేరియా కలకలం.

**విజయవాడ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 11 న్యూరాజరాజేశ్వరి పేటలో పలువురికి అస్వస్థత.. ఫుడ్ పాయిజన్ అంటున్న అధికారులు. మంచినీటి కలుషితమంటున్న స్థానికులు.. నీటి శాంపిల్స్ సేకరించి ఇంటింటి సర్వే. మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడిన మంత్రి నారాయణ.. ప్రస్తుతానికి మంచినీటి సరఫరా నిలిపివేత. ట్యాంకులతో కొనసాగుతున్న సరఫరా.. ఇప్పటికే మెడికల్ క్యాంప్ ఏర్పాటు. జీజీహెచ్?లో చికిత్స పొందుతున్న 18 మంది బాధితులు.. మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం. బాధితులను పరామర్శించిన




కలెక్టర్ లక్ష్మీ షా.. డయేరియాతోనే ఇద్దరు చనిపోయారన్న బాధితులు. అవి సాధారణ మరణాలేనన్న కలెక్టర్.. ఇప్పటివరకు ఎలాంటి డయేరియా మరణాలు లేవన్న అధికారులు. స్థానికులు ఆందోళన చెందొద్దు : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

# టీటీడీ బోర్డు సభ్యుడుగా సుదర్శన్ వేను నియామకం


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Tirumala Tirupati Devasthanams - Constitution of Board of Trustees – Appointment of Sri Sudarshan Venu as Member to the Board of TTD – Notification – Issued.

REVENUE (ENDTS.III) DEPARTMENT

G.O.MS.No. 329 Dated: 11-09-2025
Read:

GO Ms No 243 Rev (Endts.III) Dept., dated:01-11-2024

@ @ @

**ORDER:**

In the G.O read above, Government have constituted TTD Board with 29 members. Among others, the Hon'ble Justice H.L.Dattu who was appointed as Member of the TTD Board has not administered oath of office and secrecy.

2. The following notification shall be published in the extra-ordinary issue of Andhra Pradesh Gazettee, dt.11-09-2025.

**NOTIFICATION**

In exercise of the powers conferred under sub-section (1) of Section 96 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act 30 of 1987), the Government of Andhra Pradesh hereby appoint Sri Sudarshan Venu as Member to the Board of Trustees of Tirumala Tirupati Devasthanams and shall hold office only for the residue of the term of office of his predecessor.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

DR M HARI JAWAHARLAL, I.A.S
EX-OFFICIO SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Printing, Stationery and Stores
Purchase Department, Muthyalampadu, Vijayawada (with a request to supply 25 copies of Gazette to Government).
The Chairman and Members concerned (through the E.O., TTD, Tirupati).
The Executive Officer, Tirumala Tirupati Devasthanams, Tirupati
The Commissioner of Endowments, A.P., Vijayawada.
Sri Sudarshan Venu, (Through EO, TTD)

**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

ప్రభుత్వం ఇప్పటికే 29 మంది సభ్యులతో టిటిడి బోర్డును ఏర్పాటు చేసింది. ఆ సభ్యుల్లో ఒకరైన కర్ణాటకకు చెందిన మాజీ న్యాయమూర్తి హెచ్.ఎల్.దత్తు గారు ప్రమాణ స్వీకారం చేయలేదు. తాజాగా సుదర్శన్ వేణును ఆయన స్థానంలో ప్రభుత్వం నియామకం చేసింది.

# సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే కేసులు పెడతారా.. సంచలన తీర్పు ఇచ్చిన హైకోర్టు


IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA, HYDERABAD

* * *

CRIMINAL PETITION Nos. 4905, 4903 & 8416 OF 2025

CRIMINAL PETITION No. 4905 OF 2025

Between:
Nalla Balu @ Durgam Shashidhar Goud
Petitioner/Accused
VERSUS
1. The State of Telangana, represented by its Public Prosecutor, High Court for the State of Telangana.
2. G.Satish
Respondents

CRIMINAL PETITION No. 4903 OF 2025

Between:
Nalla Balu @ Durgam Shashidhar Goud
Petitioner/Accused
VERSUS
1. The State of Telangana, represented by its Public Prosecutor, High Court for the State of Telangana.
2. MA Wasim Akram
Respondents

CRIMINAL PETITION No. 8416 OF 2025

Between:
Nalla Balu @ Durgam Shashidhar Goud
Petitioner/Accused
VERSUS

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

సంబంధం లేని వ్యక్తి వచ్చి ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేస్తారా సోషల్ మీడియా పోస్టులపై ఇకపై ఇష్టం వచ్చినట్లు కేసులు పెట్టడానికి వీలులేదు.. మార్గదర్శకాలు జారీ సోషల్ మీడియా వారియర్ నల్లబాలు కేసులో పోలీసుల తీరుపై హైకోర్టు అసహనం నల్లబాలుపై 3 పోలీస్ స్టేషన్లలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు కొట్టివేత పోలీసుల తీరుతో కేసులతో పాటు కోర్టుల్లో పిటిషన్లు పెరిగిపోతున్నాయని నిలదీత అంశాలు లేకుండా కేవలం రాజకీయ విమర్శ ఎంత ఘాటుగా ఉన్నప్పటికీ నేరారోపణ పరిధిలోకి రాదని స్పష్టంకనీస చట్టాలు పట్టించుకోరా?.. సుప్రీంకోర్టు, హైకో ర్టులు జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘి స్తారా? అని ప్రశ్నించిన న్యాయస్థానం పరువు నష్టం కేసులు నమోదు చేసే ముందు ఫిర్యాదుదా రుడు చట్టపరంగా బాధిత వ్యక్తేనా?.. అనేది ముందు పోలీసులు ధ్రువీకరించుకోవాలి నేరాల్లో తప్ప ఇతర కేసుల్లో సంబంధం లేని మూడో వ్యక్తి వచ్చి ఫిర్యాదు చేస్తే అది చెల్లదుఇష్టారాజ్యంగా, ఆటోమెటిక్‌గా, మెకానికల్‌గా అరెస్టులు అనుమతించబడవని తెలిపిన హైకోర్టు.

# ఆదిలాబాద్‌లో కుప్పకూలిన కలెక్టరేట్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

భారీ శబ్దంతో రెండు అంతస్తులు కొలాప్స్ కూలిన ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ముప్పు భయంతో పరుగులు పెట్టిన అధికారులు, సిబ్బంది కలెక్టరేట్‌లో అడుగుపెట్టాలంటే వణుకుతున్న సిబ్బంది నిజాంకాలం నాటి భవనంలో కొనసాగుతున్న కలెక్టరేట్

# లిక్కర్ స్కాం కేసులో సిట్ సోదాలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

లిక్కర్ స్కాం కేసులో దర్యాప్తును సిట్ ముమ్మరం చేసింది. హైదరాబాద్, విశాఖలో నర్రెడ్డి సునీల్ రెడ్డికి చెందిన కంపెనీల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్–3లోని స్నేహ హౌస్, రోడ్ నంబర్–2లోని సాగర్ సొసైటీ, కాటేదాన్–రాజేంద్రనగర్, ఖైరతాబాద్–కమలాపురి కాలనీలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. విశాఖలోని వాల్తేర్ రోడ్–వెస్ట్ వింగ్లో ఉన్న మరో కార్యాలయంలోనూ రైడ్ జరుగుతోంది.

# ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర షెడ్యూల్ విడుదల.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

సెప్టెంబర్ 12 న – ఇప్పటికే ఉన్న 2.75 లక్షల మంది డేటా ను సచివాలయాలకు పంపించడం సెప్టెంబర్ 17 – కొత్త దరఖాస్తులు ఆహ్వానం సెప్టెంబర్ 24 – తుది జాబితా వాహన మిత్ర

# తిరుపతిలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

మూడు రోజుల తిరుమల, తిరుపతి పర్యటన నిమిత్తం బుధవారం తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టి.టి.డి బోర్డు మెంబెర్ భానుప్రకాష్, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, డిఎస్పి తదితరులు పాల్గొన్నారు.లి

# శుక్రవారం ఢిల్లీలో నిర్వహించే ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కానున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

గురువారం రోజు రాత్రి ఢిల్లీకి బయలుదేరుతున్న పవన్ కళ్యాణ్.

# గుంటూరు, పల్నాడుకు కొత్త కలెక్టర్లు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు జిల్లా : గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, పి.అరుణ్‌బాబుబదిలీ అయ్యారు. ఈమేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరికింకా ఎక్కడా పోస్టింగ్‌లు ఇవ్వలేదు. గుంటూరు నూతన కలెక్టర్‌గా ప్రకాశం కలెక్టర్‌గా పనిచేసిన తమీమ్ అన్సారియాను నియమిం చారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో గత 15 నెలలుగా పనిచేస్తున్నారు. పల్నాడు జిల్లా కలెక్టరుగా ఇంటర్ బోర్డు డైరెక్టరు పనిచేసిన కృతికా శుక్లాను నియమించారు. 2013 బ్యాచ్‌కు చెందిన కృతికా శుక్లా గతంలో గుంటూరులో జాయింట్ కలెక్టరుగా, కాకినాడ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి 2015–17 మధ్య కాలంలో గుంటూరు మునిసిపల్ కమిషనర్‌గా పనిచేశారు. 2024 జులైలో ఆమె గుంటూరు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. దాదాపు 15 నెలలు పాటు కలెక్టరుగా పనిచేసిన ఆమె వివాదాలకు అతీతంగా పనిచేశారు. జిల్లాపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగిన గుంటూరు అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించేలోపే బదిలీ జరిగింది. రాజధాని జిల్లా కావడంతో ఆమె గత 15 నెలలు కాలంలో ఎక్కువగా ప్రోటోకాల్ విధులకే సమయం కేటాయించాల్సి వచ్చింది. గతంలో అనంతపురం, విజయనగరం జిల్లాల కలెక్టరుగా పనిచేసిన అనుభవంతో సీనియర్ ఐఎఎస్ అధికారిగా ఆమెకు కూటమి ప్రభుత్వం 15 నెలల క్రితం ఆమెను జిల్లా కలెక్టరుగా నియమించారు. అయితే తక్కువ కాలంలోనే ఆమె బదిలీ అయ్యారు.

# అక్టోబరు 2 నుంచి ఇంటికే కుల ధ్రువీకరణ పత్రం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఇకపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటికే పత్రాన్ని పంపేలా కసరత్తు చేస్తోంది. కొద్దిరోజులుగా చాలామంది మొబైల్స్‌కు.. 'మీరు ఇంటిగ్రేటెడ్ ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు.. అది మాకు అందింది. ఈ దరఖాస్తుపై సుమోటో విచారణ జరుగుతోంది.. 25 రోజుల్లోపు ప్రాసెస్ పూర్తవుతుంది.. గవర్నమెంట్ ఏపీ ' అంటూ మెసేజ్‌లు వస్తున్నాయి. అసలు దరఖాస్తు చేయకుండా ధ్రువీకరణ పత్రం ఏంటని కొందరు అవాక్కయ్యారు.. ఆ తర్వాత అసలు విషయం ఏంటో తెలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఈ కొత్త ఆలోచన చేసింది. కుల ధ్రువీకరణ పత్రం కోసం ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా.. అక్టోబరు 2 నుంచి ఇంటికే కుల ధ్రువీకరణ పత్రం వస్తుంది. చదువు, ఉపకార వేతనాలు, ఉద్యోగం, అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఈ పత్రం ఉపయోగపడుతుంది. గతంలో కుల ధ్రువీకరణ పత్రం కావాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేది.




సచివాలయం, రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు. రెవెన్యూ శాఖ ఈ పనిని సులభతరం చేస్తోంది. ఏపీ ప్రభుత్వం కుటుంబాల సర్వేలో వివరాలు సేకరించగా.. వాటి ప్రకారం కుల ధ్రువీకరణ పత్రాల పునఃపరిశీలన చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక వీఆర్‌వోలు ప్రతి ఇంటికి వెళ్లి.. వారు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేందుకు అర్హులా.. కాదా? అనే అంశంపై సర్వే చేపట్టారు.

# కాకినాడ ఎంపీకి సైబర్ షాక్ వాట్సాప్ డీపీతో రూ.92 లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు

**కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ 'టీ-టైమ్' సంస్థలో భారీ మోసం**
**ఎంపీ ఫొటోతో వాట్సాప్‌లో నమ్మించిన సైబర్ నేరగాళ్లు**
**రూ.92 లక్షలు బదిలీ చేసి ఫైనాన్స్ మేనేజర్**
**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సైబర్ ఫ్రాడ్**
**కేవలం రూ.7 లక్షలు మాత్రమే ఫ్రీజ్ చేసిన పోలీసులు**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 11 జనసేన పార్టీ కాకినాడ ఎంపీ, 'టీ–టైమ్' సంస్థ అధినేత ఉదయ్ శ్రీనివాస్ పేరును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు భారీ మోసానికి తెరలేపారు. ఎంపీ ఫొటోను వాట్సాప్ ప్రొఫైల్ చిత్రంగా పెట్టి, ఆయన సంస్థకే చెందిన ఫైనాన్స్ మేనేజర్‌ను నమ్మించి ఏకంగా రూ.92 లక్షలు కాజేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

అసలేం జరిగిందంటే..!

టీ–టైమ్ సంస్థలో చీఫ్ ఫైనాన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగిశెట్టి శ్రీనివాసరావుకు గత నెల 22న ఓ అపరిచిత నంబర్ నుంచి వాట్సాప్ సందేశం వచ్చింది. ఆ నంబర్ ప్రొఫైల్ ఫొటోగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చిత్రం ఉండటంతో అది ఆయనేనని శ్రీనివాసరావు భావించారు. తాను కొత్త నంబర్ వాడుతున్నానని, అత్యవసరంగా కొంత డబ్బు పంపాలని సైబర్ నేరగాళు సందేశాలు పంపారు.

తన యజమానే అడుగుతున్నారని




పూర్తిగా విశ్వసించిన మేనేజర్, ఎటువంటి క్రాస్ చెక్ చేసుకోకుండా నేరగాళ్లు సూచించిన వేర్వేరు బ్యాంకు ఖాతాలకు మొత్తం 11 విడతల్లో రూ.92 లక్షలు బదిలీ చేశారు. ఈ నెల 8న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తన కంపెనీ బ్యాంకు ఖాతాలను తనిఖీ చేస్తుండగా కొన్ని అనుమానాస్పద లావాదేవీలను గుర్తించారు. వెంటనే ఫైనాన్స్ మేనేజర్‌ను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. తాను డబ్బుల కోసం ఎలాంటి సందేశాలు పంపలేదని, తన ఫోన్ నంబర్ కూడా మారలేదని ఎంపీ స్పష్టం చేయడంతో మేనేజర్ నివ్వెరపోయారు. తాము మోసపోయామని గ్రహించిన వెంటనే వారు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, నగదు బదిలీ జరిగిన రెండు వారాల తర్వాత ఫిర్యాదు అందడంతో అప్పటికే నేరగాళ్లు ఎక్కువ మొత్తాన్ని డ్రా చేసుకున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి కేవలం రూ.7 లక్షల మొత్తాన్ని మాత్రమే ఫ్రీజ్ చేయగలిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తురకపాలెం మరణాల కేసులో కీలక మలుపు.. ఆర్‌ఎంపీ నిర్వాకమే కారణమా?

**గుంటూరు జిల్లా తురకపాలెం వరుస మరణాలపై వీడని మిస్టరీ**
**స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంపైనే ప్రధానంగా అనుమానాలు**
**కలుషిత సెలైన్, శక్తిమంతమైన మందులే కారణమని భావిస్తున్న అధికారులు**
**ఆర్‌ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసి, వైద్యుడిని అదుపులోకి తీసుకుని విచారణ**
**పరిస్థితిని సమీక్షించేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ దర్యాప్తు బృందం**

**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 11 గుంటూరు జిల్లా తురకపాలెంలో తీవ్ర కలకలం రేపిన వరుస మరణాల కేసులో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ విషాద ఘటనలకు స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బలంగా అనుమానిస్తున్నారు. కలుషితమైన సెలైన్ వాడకం వల్లే ఇన్ఫెక్షన్లు ప్రాణాంతకంగా మారి ఉంటాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గ్రామంలో జ్వరంతో బాధపడిన వారంతా మొదట ఈ ఆర్ఎంపీ వద్దకే వెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. వారికి కలుషితమైన సెలైన్లతో పాటు, మోతాదుకు మించి శక్తివంతమైన యాంటీబయాటిక్స్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ఆర్ఎంపీ దగ్గర చికిత్స తీసుకున్న తర్వాతే బాధితుల ఆరోగ్యం మరింత విషమించిందని, ఆ తర్వాతే వారిని ఆస్పత్రులకు తరలించారని కుటుంబ సభ్యులు దర్యాప్తు బృందాలకు వివరించారు. ఈ సమాచారంతో రంగంలోకి దిగిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి, బుధవారం ఆర్ఎంపీ క్లినిక్‌పై ఆకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీల్లో పలు




శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులను స్వాధీనం చేసుకుని, క్లినిక్‌ను సీజ్ చేశారు. అనంతరం ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఆమె తెలిపారు. పరిధి మీరి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. తురకపాలెం మరణాల వెనుక 'మెలియోయిడోసిస్' అనే అరుదైన ఇన్ఫెక్షన్ ఉండొచ్చని వైద్య నిపుణులు భావిస్తున్నారు. గతంలో 2023 మే నెలలో చెన్నైలోని ఓ దంత వైద్యుడి క్లినిక్‌లో ఇలాంటి ఘటనే జరిగిందని, కలుషిత ద్రావణాల వల్ల ఎనిమిది మంది 'న్యూరో మెలియోయిడోసిస్' అనే బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో మరణించారని వెల్లూరు సీఎంసీ నిపుణులు నిర్ధారించిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తురకపాలెంలోనూ కలుషిత సెలైన్ వాడకంపై అనుమానాలు బలపడుతున్నాయి. ప్రస్తుతం గ్రామంలో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) బృందం మంగళవారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించింది. ఈ బృందంలో డాక్టర్ హేమలతతో పాటు రాష్ట్ర ఆరోగ్యశాఖ జేడీ డాక్టర్ మల్లీశ్వరి, ఇతర అధికారులు ఉన్నారు. గుంటూరు జీజీహెచ్‌తో పాటు, తొలుత ఈ ఇన్ఫెక్షన్‌ను గుర్తించిన ప్రైవేటు వైద్యుడు కల్యాణ్ చక్రవర్తిని కలిసి బృందం వివరాలు సేకరించింది.

# అధైర్య పడొద్దు కార్యకర్తలకు అండగా ఉంటాం

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంగపేట మండలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

సెప్టెంబర్ 11 నాడు అనగా గురువారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ഒ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు, గురువారంరోజు మంగపేట మండలం లోని వగొడ్డుగూడెం (చీపురుడుబ్బ ) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ప రమేష్ తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యం తో బాధ పడుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్ద కు వెళ్లి ఆమె చిత్ర పఠనికి పూలమాల వేసి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి దశదిన కర్మ లకు ఆర్థిక సాయం చేసి పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో... జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ బుచ్చిరెడ్డి, కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,మండల కార్యదర్శి ఆకుతోట వెంకన్న,సీనియర్ నాయకులు.. నవీన్ కుమార్, సీతయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు...

# కూకట్పల్లి సహస్ర హత్య కేస్ లో మైనర్ నిందితుడినీ కస్టడీకి అనుమతి ఇచ్చిన కోర్ట్

## నిన్న కస్టడికి తీసుకుని విచారించిన పోలీసులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

జువైనల్ కావటంతో జువెనైల్ హెూమ్ లోనే నిన్న ఉదయం నుండి సాయంత్రం వరకు విచారించిన పోలీసులు జువైనల్ హెూమ్ లోనే బాల నిందితుడికి సైకియాట్రిక్ ట్రీట్మెంట్ కస్టడీ లోనూ క్రికెట్ బ్యాట్ కోసమే హత్య చేశానని చెప్పిన బాలుడు ఇప్పటికే బాలుడి పై మర్డర్ కేస్ తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ ఆల్టర్ చేసిన పోలీసులు అరెస్ట్ అయ్యిన నాటికి, నినటికి బాలుడిలో మార్పు ఉందంటున్న పోలీసులు

# ములుగు జిల్లాలో దారుణం

## డబ్బుల కోసం మానవత్వం మరుస్తున్న వైనం





**ములుగు నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11:**

ఇప్పలగూడెం గ్రామంలో గురువారం ఉదయం 8 గంటలకు దారుణ ఘటన చోటుచేసుకుంది. కుండగొర్ల విజయ్ అనే వ్యక్తి తన మేనత్త కొండగొర్ల ఎల్లమ్మను నడిరోడ్డు మీద గొడ్డలితో హతమార్చాడు. విజయ్ మద్యం వ్యసనానికి బానిసై తరచూ డబ్బులు కోసం ఎల్లమ్మను వేధించేవాడు. ఎల్లమ్మ కూలిపని చేస్తూ జీవనోపాధి పొందేది. డబ్బులు ఇవ్వలేదనే కోపంతో మద్యం మత్తులో ఉన్న విజయ్, ఆమె తలపై గొడ్డలితో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు ఒక సంవత్సరం క్రితం కూడా తన తండ్రిని హింసించి హతమార్చాడని ఎల్లమ్మ సోదరి పోలీసులకు వెల్లడించారు. ప్రస్తుతం వెంకటాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమ్మక్క-సారక్క జాతర అభివృద్ధి పేరుతో స్థానిక రైతులకు అన్యాయం



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

సమ్మక్క-సారక్క జాతర అభివృద్ధి పేరుతో గతంలో బి ఆర్ ఎస్. ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చట్ట విరుద్ధంగా స్థానిక రైతుల భూములను ఆక్రమించుకోవడం ద్వారా అన్యాయం చేస్తున్నారు. జాతర తాత్కాలిక ప్రయోజనాల కోసం రైతులను పంటలు వేయకుండా క్రాప్ హాలిడే ప్రకటించాలని ఒత్తిడి తెచ్చి, రైతుల జీవనోపాధిని దెబ్బతీశారు. అంతే కాకుండా, భూములు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం అందించకుండా, తిరుగుబాటు చేసిన రైతులపై అధికారులతో కలిసి అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేయడం జరిగింది. ములుగు జిల్లా బిజెపి ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తోంది. భూమి కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించేందుకు తక్షణమే ఒక జి.ఓ.జారీ చేయాలని ములుగు జిల్లా బిజెపి స్థానిక మంత్రివర్యులు శ్రీమతి సీతక్క గారిని డిమాండ్ చేస్తోంది. రైతులు ఈ అన్యాయంపై ఆందోళనకు సిద్ధంగా ఉన్నారు. ఈ సమస్యకు చట్టపరంగా మరియు న్యాయపరంగా సహాయం అందించడానికి తెలంగాణ బిజెపి ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుంది. మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ శిబిరం

## భాషా, సాంస్కృతిక ఐక్యతకు నిలయం








**వరంగల్, నివాస్ న్యూస్, సెప్టెంబర్ 11:**

ఓరుగల నడిఒడ్డలో జరిగిన "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" శిబిరం గురువారం ఘనంగా సాగింది. ఈ శిబిరానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, తెలంగాణ ఎయిర్ కమోడోర్ సైయాని ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భాషా- సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు కార్యక్రమాలను ప్రదర్శించారు. బీహార్, జార?ండ్, తెలంగాణ రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వ వైభవం ఈ వేడుకల్లో ప్రతిఫలించింది.ప్రధాన అతిథి ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సజని మాట్లాడుతూ – "భారతదేశం యొక్క వైవిధ్యభరితమైన సాంస్కృతిక వారసత్వాన్ని యువత తెలుసుకోవడం అత్యవసరం. యువతలో ఐక్యతా భావన పెరిగితేనే మదర్ ఇండియా భవిష్యత్తుకు బలమైన నాయకులు సిద్ధమవుతారు" అని అన్నారు. శిబిర కమాండెంట్ కల్నల్ సచిన్ అన్నారావ్ నింబాల్కర్ క్యాడెట్ల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్. రామధురై, ట్రైనింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సన్హేర్ మాట్లాడుతూ – ఈ శిబిరం పరస్పర అవగాహన పెంపొందించే వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా అజిత్ కదమ్, బిహెచ్ఎం సందీప్ మార్గదర్శకత్వంలో క్యాడెట్లు అగ్నిమాపక మరియు తరలింపు విన్యాసాలను సమగ్రంగా ప్రదర్శించారు. క్యాంప్ అడ్జుడెంట్ లెఫ్టినెంట్ ఎం., సుబేదార్ మేజర్ జే రామ్ సింగ్ మహేలా, సుబేదార్ పి.ఎస్. చౌరాసియా తదితరులు ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

# నెలాఖరులో జూబ్లీహిల్స్ బైపోల్ నోటిఫికేషన్ అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

తెలంగాణ ఈ నెలాఖరులో జూబ్లీహిల్స్ బైపోల్ నోటిఫికేషన్ విడుదల కానుందని, ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సంకేతాలు అందినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇప్పటికే తుది ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేసిన ఈసీ.. ఈనెల మూడో వారంలో ఫైనల్ ఓటరు లిస్టును రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత ఏ క్షణమైన ఉపఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అయితే, దీపావళి తర్వాత పోలింగ్ జరిగే అవకాశం ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపినాథ్ మరణంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ సెగ్మెంట్లో విజయం కోసం అన్ని ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి.

నవంబరు 7లోపు ఫలితం.

బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే జూబ్లీహిల్స్ బై పోల్ షెడ్యూలు విడుదల కానుంది. అక్కడ రెండు లేదా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే చాన్స్ ఉంది. సాధారణంగా ఉప ఎన్నికలను చివరి దశ పోలింగ్తో నిర్వహించే సంప్రదాయం కొనసాగుతున్నది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దీపావళి తర్వాత జరిగే అవకాశం ఉంటుదని చర్చ ఆఫీసర్లలో ఉంది. ఫలితం మాత్రం నవంబరు తొలి వారంలో ప్రకటించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిహార్ అసెంబ్లీ నవంబరు 7 లోపు ఏర్పడాలి. అందుకని ఈసీ ఈలోపే పోలింగ్ పూర్తి చేసి రిజల్ట్ ప్రకటించేందుకు కావాల్సిన క్యాలండర్ను తయారు చేస్తున్నట్లు తెలిసింది. 'ఉపఎన్నికల కోసం మేం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే ముసాయిదా ఓటరు లిస్టును రిలీజ్ చేశాం. ఈనెల 23 తర్వాత ఫైనల్ ఓటరు లిస్టు ప్రకటిస్తాం. అనంతరం ఈసీ నోటిఫికేషన్ విడుదల చేయొచ్చు' అని ఎన్నికల సంఘంలోని ఓ సీనియర్ ఆఫీసరు వెల్లడించారు.

# హైదరాబాద్లో భారీ వర్షానికి జలమయమైన రోడ్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్ ప్రాంతాల్లో వాన దంచడంతో ఎగువ నుంచి వచ్చి నేషనల్ హైవేపై చేరిన నీరు దీంతో ఎల్బీనగర్ – హయత్ నగర్ మధ్య నిలిచిపోయిన వాహనాలు.

# నిమ్మకాయలను తొక్కించబోయి 27 లక్షల కొత్త కారును షో రూమ్ మొదటి అంతస్తు నుంచి కింద పడేసిన మహిళ

## కొత్త కారు కొన్న ఆనందం కాసేపైనా నిలబడలేదు ..!

**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**



న్యూఢిల్లీ ఆరంభమ అంతిమపాదం అన్న చందంగా కొత్త కారు కొన్న ఆనందం కాసేపైనా నిలబడలేదు ..! ఓ మహిళ కొత్త కారును కొన్న ఆనందంలో మొదట నిమ్మకాయను తొక్కించాలని కారును ఎక్కింది.. పొరపాటున యాక్సిలేటర్పై కాలేసింది.. ఇంకేముంది ఆ కారు కాస్తా మొదటి అంతస్తు నుండి కిందకి పడి తుక్కుయ్యింది..! ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది.స్థానిక మీడియా కథనాల ప్రకారం %ొ% ఢిల్లీ ఘజియాబాద్లోని మాని పవార్ అనే మహిళ ఇటీవల రూ.27 లక్షల విలువైన మహీంద్రా థార్ కారును ఆర్డర్ చేశారు. సోమవారం కొత్త కారును తీసుకోవడానికి ఆమె మహీంద్రా షోరూమ్, నిర్మాణ్ విహార్కి వెళ్లారు. కొత్త కారును బయటకు తీసుకెళ్లే ముందు పూజ చేయాలని మని పవార్ భావించారు. ఈ సందర్భంగా, షోరూమ్ ఫస్ట్ ఫ్లోర్లోనే ఆమె థార్ ఎస్యువి తో నిమ్మకాయలను తొక్కించారు. అయితే, అనుకోకుండా పొరపాటున ఆమె యాక్సిలేటర్ను నొక్కడంతో, వాహనాన్ని కంట్రోల్ చేయలేకపోయారు. ఇంకేముంది ఆ కారు షోరూమ్ ఫస్ట్ ఫ్లోర్ నుంచి కిందికి దూసుకెళ్లింది. వాహనం షోరూమ్లోని అద్దాలను బద్దలుకొట్టుకుంటూ, కింద ఉన్న రోడ్డు పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం సంభవించిన సమయంలో మని, ఆమె భర్త ప్రదీప్ నిర్మన్, షోరూమ్ సిబ్బంది థార్లో ఉన్నారు. పోలీస్లు తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్బాగ్లు పనిచేశాయి కాబట్టి వారందరికీ ఎలాంటి గాయాలు కాలేదు. బతుకు జీవుడా అని బయటపడ్డారు..! ప్రమాదం వెంటనే, బాధితులను దగ్గరలోని ఆస్పత్రికి తరలించి, ప్రథమ చికిత్స అందజేశారు.

# ఏటూరునాగారంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.





**ఏటూరునాగారం మండలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

విద్య అనేది జీవితంలో వెలుగులు నింపే దీపం. హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం మరియు వసతులు బాగా ఉన్నాయని తెలిపిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థి,విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జిలు పెంచడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.హాస్టల్ లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మండల అధ్యక్షుడు చిటమట రఘు దసరా సెలవుల్లో ఇంటికి,బంధువుల ఇంటికి వెళ్లి ఆనందించండి.

సరదాల కోసమని గోదావరి, వాగులకు ఈతకు వెళ్ళకండి,పడి ప్రాణాలు పోగొట్టుకోవద్దని సూచనలు ఇచ్చిన మండల కాంగ్రెస్ బృందం. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య పాల్గొన్నారు

# జిజిహెచ్లో పారిశుధ్యం, భద్రతపై సమీక్ష

**.నివాస్ న్యూస్ ప్రతినిధి**



రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో భద్రత, పారిశుధ్యం, ఆహార సరఫరాపై అధికారులు, నిర్వహణ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ పి.ప్రశాంతి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం ఆసుపత్రిలో 67 మంది భద్రతా సిబ్బందికిగాను 55 మంది మాత్రమే పని చేస్తున్నారని, తక్కువగా ఉన్న సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా ఏజెన్సీ చెల్లింపులపై కోత విధించాలని ఆదేశించారు. పూర్తి స్థాయి నియామకాలు చేపట్టకపోతే ప్రస్తుత ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేసి వేరే సంస్థకు పనులు అప్పగిస్తామని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బంది విషయంలో 90 మందికి గాను 89 మంది పని చేస్తున్నారని తెలిపారు. మిగిలిన సిబ్బందిని వెంటనే నియమించాలని, రోగులకు ఆహారం నాణ్యతతో ఉండాలని, జిల్లా స్థాయిలో ఐవిఆర్ఎస్ ద్వారా రోగుల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# భారత్, మారిషస్ ఒకే కుటుంబం- ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం: మోదీ

వారణాసి, **నివాస్ న్యూస్ ప్రతినిధి** భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యలు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి.



అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోదీ పేర్కొన్నారు.

సార్వభౌమాధికారానికి చారిత్రక విజయం!

భారత్ ఎల్లప్పుడూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా నిలుస్తుందని చెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

అత్యున్నత పురస్కారం అందుకున్న మోదీ

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీకాలంలో భారత్‌కు ఆయన రావడం ఇదే తొలిసారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోదీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోదీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

ఈ విషయం తెలుసా?

అయితే మరిషస్లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పింపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది.

2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఈఎన్‌టీ ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రైనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.

# కత్తులతో గొంతు కోసి కుక్కర్‌తో కొట్టి ప్రాణం తీసిన దుండగులు తాను పెట్టుకున్న పనోళ్ళ పనే అనే అనుమానం తో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

పనివాళ్లే ప్రాణం తీశారు.! నమ్మి పనిలో పెట్టుకుంటే మహిళ ప్రాణమే పోయింది.!

కూకట్‌పల్లిలో జరిగిన దారుణ ఘటనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం రేణు అగర్వాల్ అనే మహిళ ఆమె ఇంట్లోనే దారుణ హత్యకు గురైంది.




ఈ దారుణానికి పాల్పడింది రేణు ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడితో పాటు మరొకరు అని పోలీసులు అనుమానిస్తున్నారు.

సనత్ నగర్‌లో స్టీల్ దుకాణం నడుపుతున్న రాకేశ్ అగర్వాల్, రేణు అగర్వాల్ దంపతులు స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్నారు.

రోషన్ అనే యువకుడు తొమ్మిదేళ్లుగా రేణు బంధువుల ఇంట్లో పనిచేస్తున్నాడు

అతడే 11 రోజుల క్రితం జార?ండ్‌కు చెందిన హర్ష్‌ను రేణు ఇంట్లో వంట మనిషిగా పనికి కుదిర్చాడు.

వీ క్రమంలో హర్ష్, రాకేశ్ కలిసి కుట్రకు తెరదీశారు. డబ్బు కోసం కన్నింగ్ ప్లాన్ వేశారు. బుధవారం ఉదయం రాకేశ్, వారి కుమారుడు శుభం దుకాణానికి వెళ్లిన తర్వాత రేణు ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆమెను హత్య చేసి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. డబ్బు, నగలు ఎక్కడున్నాయో చెప్పాలని రేణును నిందితులు చిత్రహింసలు పెట్టారు. ఆమె చెప్పకపోవడంతో కూరగాయల కత్తులతో గొంతు కోసి, తలపై కుక్కర్‌తో బలంగా కొట్టి హత్య చేశారు. ఆ తర్వాత ఇంట్లోని లాకర్లను బద్దలు కొట్టి, అందినంత డబ్బు, నగలను సూట్‌కేసులో నింపుకుని పారిపోయారు. అంతేకాకుండా హత్య చేసిన తర్వాత రక్తపు మరకలతో ఉన్న దుస్తులను అక్కడే వదిలేసి, స్నానం చేసి కొత్త దుస్తులు ధరించారు. అనంతరం ఇంటికి తాళం వేసి, రాకేశ్ కుటుంబానికి చెందిన స్కూటీపై పరారయ్యారు. సాయంత్రం 5 గంటల సమయంలో రేణుకు ఆమె భర్త, కుమారుడు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో రాకేశ్ ఇంటికి వచ్చి తలుపు తట్టగా లోపల నుంచి ఎవరూ తీయలేదు. దీంతో ప్లంబర్‌ను పిలిపించి వెనుక వైపు నుంచి లోపలికి పంపించారు. ప్లంబర్ తలుపు తీయగానే లోపలికి వెళ్లిన రాకేశ్‌కు హాల్లో కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి ఉన్న రేణు రక్తపు మడుగులో పడి కనిపించారు. తల, శరీర భాగాలపై తీవ్ర గాయాలు ఉండటంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌లో నిందితులు ఖాళీ చేతులతో లోపలికి వచ్చి, సూట్‌కేసుతో వెళ్లినట్లు రికార్డు అయింది. ప్రస్తుతం పోలీసులు నిందితులైన హర్ష్, రోషన్‌ల కోసం 5 బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.

# 'విస్ఫోటనం సృష్టించే ఆధారాలు ఇవ్వబోతున్నాం' - ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఓట్ల చోరీ విషయంలో త్వరలోనే శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. అయితే తాజాగా ఓట్ల చోరీకి సంబంధించి విస్ఫోటనం సృష్టించే ఆధారాలను ఇవ్వబోతున్నానని అని పేర్కొన్నారు. లోక్?సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ గురువారం మరోసారి పునరుద్ఘాటించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన లోక్‌సభ నియోజకవర్గం రాయ్‌బరేలీలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఓట్ల దొంగతనం జరిగింది అనేది వాస్తవం. మేం మీకు శక్తివంతమైన పేలుడు రీతిలో ఉన్న సాక్ష్యాలను ఇవ్వబోతున్నాం. 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. ఓట్లను దొంగలించడం ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. అందుకు సంబంధించిన సాక్ష్యాలను ఉన్నాయని, వాటిని అందిస్తామని హామీ ఇస్తున్నాం.' అని రాహుల్ గాంధీ తెలిపారు. అలాగే మహారాష్ట్ర, కర్ణాటకల్లో ఓట్ల అవకతవకలు జరిగాయని బుధవారం రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల తర్వాత ఓటర్ జాబితాలోకి సుమారు కోటి మంది కొత్త ఓటర్లు చేరారని విమర్శించారు. ఆ కొత్త ఓట్లన్నీ బీజేపీకే వెళ్లాయన్నారు. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేనలు పొందిన ఓట్ల శాతంలో పెద్దగా మార్పులేకపోయినా, బీజేపీ పొందిన ఓట్లలో గణనీయమైన మార్పు కనిపించిందని తెలిపారు. నాలుగు నెలల్లో కోటి మంది కొత్త ఓటర్లు ఎలా చేరారు అనే దానిపై దర్యాప్తు చేయాలని ఈసీ విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. ఈసీ అందుకు నిరాకరించిందని చెప్పారు. ఇదే విధమైన అవకతవకలు కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్‌ల్లోనూ జరిగాయని తెలిపారు. ఆగస్టులో భారత ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్ల దొంగతనంలో ఈసీ నేరుగా భాగస్వామి అయ్యిందని ఆరోపించారు. పెద్ద ఎత్తున ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించడానికి కాంగ్రెస్ వద్ద స్పష్టమైన రుజువులు ఉన్నాయని తెలిపారు. అలాగే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ చేసిన పరిశోధనను గురించి వివరించారు. మహాదేవపుర అనే నియోజకవర్గంలో 1,00,250 ఓట్లు దొంగతనం జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ఓట్లను



దొంగిలించాయని రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఈ ఓట్ల చోరీతోనే ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారని అన్నారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీ ఓటరు అధికార్ యాత్ర చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. తమ ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు సహించబోరన్నారు ఈ యాత్రలో పలుమార్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆరోపించారు. అందులో ఎక్కువమంది బడుగు బలహీనవర్గాల వారే ఉన్నారని అన్నారు.

# బీ అలర్ట్ మరో అల్పపీడనం ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

తెలుగు రాష్ట్రాలకు అలర్ట్..! మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఉపరితల ఆవర్తన ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన

తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. గరిష్ట ఉపరితల గాలి వేగం గంటకు 40 కి.మీ కంటే తక్కువ తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

ఈ ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్

అంతేకాకుండా ఆదిలాబాద్, జగిత్యాల, జోగులాంబ గద్వాల్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్.. జారీ చేసింది. రానున్న 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన




వర్షాలు కురుస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

హైదరాబాద్‌లో ఈ ప్రాంతాల్లో భారీ వర్షం

నేడు హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతున్నారు. బాలాపూర్, బడంగ్‌పేట్, మీర్ పేట్, బీఎన్ రెడ్డి, హస్థినాపురం, బోయిన్ పల్లి, సికింద్రాబాద్, బేగం పేట్, మల్కాజ్ గిరి, ముషీరాబాద్, ఉప్పల్, నాగోల్, గుర్రాంగూడా, కూకట్ పల్లి వంటి ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కావున పట్టణ వాసి ప్రజలు అప్రమత్తంగా ఉండలని చెబుతున్నారు.

# రష్యా ఆర్మీలో చేరొద్దు.. ఆ ఆఫర్లు ప్రమాదకరం: కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక..

న్యూఢిల్లీ, **నేటి అమరావతి:** కొందరు భారతీయులు రష్యా ఆర్మీలో చేరి ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పాల్గొంటున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది రష్యా ఆఫర్లు అందుకుని, ఆ దేశ సైన్యంలో చేరడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. రష్యా సైన్యంలో చేరి కష్టాలు కొని తెచ్చుకోవద్దని సూచించింది.



'రష్యా సైన్యంలో భారతీయులు ఉన్నట్టు కొన్ని నివేదికలు మా దృష్టికి వచ్చాయి. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే ఆఫర్లకు దూరంగా ఉండండి. అది చాలా ప్రమాదకరం. రష్యా సైన్యంతో కలిసి పని చేయడం వల్ల ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఇప్పటికే పలుమార్లు హెచ్చరించాం. ఎవరూ రష్యా సైన్యంలో చేరకండి. ఇప్పటికే అక్కడ పని చేస్తున్న వారిని వెనక్కి పంపించాల్సిందిగా రష్యా అధికారులను కోరుతున్నాం. వారి కుటుంబాలను కూడా సంప్రదిస్తున్నాం' అని కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది.

రకరకాల ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో పనుల పేరుతో చాలా మంది భారతీయులను రష్యాకు తీసుకెళ్తున్నారు. అక్కడ వారిని బలవంతంగా యుద్ధరంగంలోకి దింపుతున్నారు . ఈ మేరకు ఇద్దరు భారతీయ పౌరులు ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. వారిని విజిటర్స్ వీసాల మీద రష్యా తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. వీరి వ్యవహారంపై కేంద్రం స్పందించింది. వెంటనే రష్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. రష్యా ఆర్మీలో ఉన్న వారిని వెంటనే స్వదేశానికి పంపించాలని ఒత్తిడి తీసుకొస్తోంది.

# ఫిరాయింపు రాజకీయాలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ సీతక్క




**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 11**

నూతన రాష్ట్రంలో ఫిరాయింపు రాజకీయాలకు ఆజ్యం పోసిందే కేసీఆర్ ఫిరాయింపు సంస్కృతికి పితామహుడు కేసీఆర్ పరాయి పార్టీల్లో గెలిచిన తలసాని, సభితా ఇంద్రారెడ్డిని మంత్రులుగా ప్రమాణం చేయించిన చరిత్ర బీఆర్ఎస్ ది నాడు పార్టీలు మారిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించారా? పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి మాట్లాడితే మంచిది నాడు రాజ్యంగాన్ని ఉల్లఘించిన మీకు రాజ్యంగ ధర్మాసనాన్ని ఆశ్రయించే నైతిక హక్కు లేదు...

# మోడీని వదిలించుకుంటేనే దేశం ముందుకు

అమరావతి బ్యూరో : దేశ రాజకీయాల్లో ప్రధాని మోడీ అనుసరిస్తున్న మతోన్మాద, విభజన విధానాల వల్ల దేశ ఐక్యతకు నష్టం వస్తుందని, ఇటువంటి వారిని వదిలించుకుంటేనే దేశం ముందుకు పోతుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. విజయవాడ బాలోత్సవ భవన్లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ భిన్న సంస్కృతులను అంగీకరిస్తామని ప్రధాని తెలిపారని, ఒకవైపు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, ప్రజల మధ్య చిచ్చుపెడుతూ ఇలాంటి మాటలు చెబితే ప్రజలు అంగీకరించరని అన్నారు. నోటితో నవ్వి నొసటితో వెక్కిరించినట్లు ఈ మాటలు ఉన్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భవగత్ కూడా రాజ్యాంగాన్ని అంగీకరిస్తామని, అయోధ్య రామాలయం తప్ప ఏ విషయంలోనూ ఆర్ఎస్ఎస్ జోక్యం చేసుకోదని చెబుతూనే కాశి, మధురలలో కార్యకర్తలు జోక్యం చేసుకోవచ్చని చెప్పారని అన్నారు. ఈ మాటలను అంగీకరించడానికి ప్రజలు అవివేకులు, అర్థం చేసుకోలేనివారు కాదని చెప్పారు. . విచ్ఛిన్నకర పాలన చేస్తున్న మోడీ లాంటి వారికి ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఊతం ఇస్తున్నాయని, తద్వారా రాష్ట్ర రాజకీయాలకు దుర్గతి పట్టిస్తున్నారని చెప్పారు.